క్లుప్తంగా

ఉపాధ్యాయులకు ప్రతి నెలా శిక్షణ

రాజోలు: ఉపాధ్యాయులను మూడు క్లస్టర్లుగా విభజించి ప్రతి నెలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంఈఓ నల్లి మనోహరం అన్నారు. బుధవారం రాజోలు, కడలి, పొన్నమండ క్లస్టర్ల సమావేశాల్లో ఎంఈఓ పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గతంలో ఐదు కాంప్లెక్స్‌లుగా విభజించి ఇచ్చే శిక్షణను మూడు క్లసర్లుగా విభజించారన్నారు. దీని వల్ల ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు నెలకు ఒకరోజు వేర్వేరుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయిని కె.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

గంధర్వాశ్వ వాహనంపై గ్రామోత్సవం



మాకనపాలెంలో స్వామి వారి వ్రతాలాచరిస్తున్న భక్త దంపతులు

మామిడికుదురు: మాకనపాలెంలో వేంచేసిన అనంతలక్ష్మీ, భూదేవి సమేత సత్యనారాయణ స్వామి వారి వార్షిక దివ్య తిరు కల్యాణోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను గంధర్వాశ్వ వాహనంపై ఊరేగిస్తూ గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మేళతాళాలు, బాణసంచా కాల్పుల నడుమ జరిగిన ఈ గ్రామోత్సవంలో పలువురు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కల్యాణోత్సవాల సందర్భంగా స్వామి వారి ఆలయం భక్తులతో కోలాహలంగా మారింది. ఉభయ దేవేరులతో కొలువుదీరిన స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకుని తన్మయత్వం పొందారు.

15న ఉమ్మడి గోదావరి జిల్లాల స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు

పి.గన్నవరం: పోతవరం గ్రామంలోని ఎస్ఎస్ ఫిట్‌నెస్ జోన్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 15న యునైటెడ్ ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి జిల్లాల పవర్ లిఫ్టింగ్ చాంపియన్, బెంజ్ ప్రెస్ 2025 పోటీలు నిర్వహిస్తున్నట్టు ఈవెంట్ ఆర్గనైజర్ కత్తుల శ్రీనివాస్ తెలిపారు. దీనికి సంబంధించిన ట్రోఫీలను పి.గన్నవరం ఎస్సై బి.శివకృష్ణ బుధవారం ఎస్ఎస్ ఫిట్‌నెస్ జోన్‌లో ఆవిష్కరించారు. ఫిట్‌నెస్ జోన్, కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పరిధిలో సుమారు 150 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొననున్నారు. పురుషులు, మహిళల విభాగాల్లో 10 కేటగిరీల్లో పోటీలు జరుగుతాయి. విజేతలకు నగదు పురస్కారాలతో పాటు మెరిట్ సర్టిఫికెట్లు మెడల్స్, షీల్డులు బహుకరిస్తామని ఆర్గనైజర్ శ్రీనివాస్ తెలిపారు.

ప్రాణాయామంతో ఏకాగ్రత

అంబాజీపేట: సూర్య నాడి, చంద్ర నాడి ప్రాణాయమాల వల్ల ఏకగ్రత పెరిగి ఉత్తేజాన్నిస్తుందని శ్వామి వివేకానంద యోగా ఆశ్రమం అండ్ ఆయుర్వేద ఫిజియోథెరపీ హాస్పిటల్, యోగా గురువు శ్రీనివాస్ అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు యోగా ప్రాణాయామాల సదస్సును హెచ్ఎం కడలి సాయిరామ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు రోజూ కొద్దిపాటి ప్రాణాయామాలు చేయడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బందికి ప్రశంసలు

సఖినేటిపల్లి: జిల్లాలో 12 పనితీరు సూచికలతో సఖినేటిపల్లి మండల ఉపాధిహామీ పథకం సిబ్బంది ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని డ్వామా పీడీ మధుసూదన్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వీరా మల్లిబాబు అధ్యక్షతన 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా పీడీ మధుసూదన్ ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. 2023 ఏప్రిల్ నెల నుంచి 2024 మార్చి వరకూ మండలంలో 1125 పనులకు గాను ఖర్చు చేసిన నిధులు రూ.8,01,52,500 కు సామాజిక తనిఖీ నిర్వహించారు. కాగా సామాజిక తనిఖీల్లో తలెత్తిన సమస్యలకు కారకులైన సిబ్బందికి మొత్తం రూ.3,200 అధికారులు ఫైన్ వేశారు. ఎంపీడీఓ కుడిపూడి సూర్యనారాయణ, ఏపీఓ ఎండీ నాగప్రసాద్, జిల్లా అంబుడ్స్‌మన్ అడపా వెంకటశ్రీనివాస్, హెచ్ఆర్ మేనేజర్ సత్యనారాయణ, జేఈ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మంచి మార్కులు సాధించాలి

పి.గన్నవరం: పదో తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని ట్రైనీ డీఎస్పీ పి.ప్రదీప్తి అన్నారు. పి.గన్నవరంలోని శింగంశెట్టి ప్రభావతి జెడ్పీ ఉన్నత పాఠశాలలో సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పైడి రాజేష్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ట్రైనీ డీఎస్పీ పరీక్షల ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు.

ఆలమూరు: కొత్తూరుకు చెందిన శ్రీవిద్య పబ్లిక్ స్కూల్ పదో తరగతి విద్యార్థులు బుధవారం చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో రాబోయే పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించాలని అమ్మవారిని కోరుకున్నట్లు కరస్పాండెంట్ బి.ఆదినారాయణ తెలిపారు.



రావులపాలెంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



మామిడికుదురులో ఆవిర్భావ వేడుకల్లో కోఆర్డినేటర్ గొల్లపల్లి



పి.గన్నవరంలో కేకు కట్ చేస్తున్న విప్పర్తి, గన్నవరపు



నగరంలో చీరలు పంచుతున్న మాజీ సర్పంచ్ గణేష్‌బాబు

పేదల కష్టాలు తెలిసిన పార్టీ వైఎస్సార్ సీపీ

- ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవం
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు చిర్ల, గొల్లపల్లి తదితర నాయకులు
- రోగులు, వృద్ధులు, గర్భిణులకు పండ్లు, వస్త్రాలు, దుప్పట్ల పంపిణీ



కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పేషెంట్లకు పండ్లు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



అంబాజీపేటలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు



రాజోలులో కేక్ కట్ చేస్తున్న సర్పంచ్ జ్యోతి, పార్టీ నాయకులు



ముక్తేశ్వరంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

కొత్తపేట/రావులపాలెం: పేదల కష్టాలు తెలిసిన పార్టీగా వైఎస్సార్ సీపీ కీర్తి గడించిందని ఆ పార్టీ కొత్తపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోనసీమ ముఖద్వారం, నియోజకవర్గ ప్రధాన కూడలి రావులపాలెంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిర్ల సోమసుందరరెడ్డి విగ్రహాలకు జగ్గిరెడ్డి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ సీపీ పతాకాన్ని జగ్గిరెడ్డి ఆవిష్కరించారు. అక్కడి నుంచి నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కలసి కొత్తపేట చేరుకుని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు, గర్భిణులకు, అక్కడే పేదలు, వృద్ధులకు పండ్లు, వస్త్రాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలన ప్రజాసంక్షేమానికి చిరునామాగా నిలిచిందన్నారు. గత జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబంలో ఆనంద కాంతులు కనిపించేవన్నారు. నేటి కూటమి ప్రభుత్వం చెప్పిన పథకాలు అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేసిందని విమర్శించారు. దాంతో పేద, మధ్యతరగతి ప్రజలు మదన పడుతున్నారన్నారు. సంక్షేమ పాలన అందించడంలో జగన్‌కు జగనే సాటి అని వారు వేనోళ్ల కొలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీలు మార్గన గంగాధరరావు, తోరాటి లక్ష్మణరావు, కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీలు గూడపాటి రమాదేవి, కుడుపూడి శ్రీనివాసరావు, బోనం సాయిబాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యులు సాకా ప్రసన్నకుమార్, బొక్కా వెంకటలక్ష్మి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు, రాష్ట్ర పార్టీ నాయకుడు కర్రి నాగిరెడ్డి, పీఏసీఎస్ మాజీ పర్సన్ ఇన్‌చార్జ్ ముసునూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ విభాగం మాజీ అధ్యక్షుడు కప్పల శ్రీధర్, ఆలమూరు మండల పార్టీ అధ్యక్షుడు తమ్మన శ్రీను, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, సర్పంచ్‌లు రెడ్డి చంటి, సాగి బంగార్రాజు, అంబటి సుబ్బలక్ష్మి, జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షుడు కుర్రా శ్రీను, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి పాలంగి ఉమాదేవి, మండల యువజన విభాగం అధ్యక్షుడు గొల్లపల్లి స్వరూప్, నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ వివిధ విభాగాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావాలి: జెడ్పీ చైర్మన్ విప్పర్తి, కోఆర్డినేటర్ గన్నవరపు

పి.గన్నవరం: ఒక్కడిగా వచ్చి కోట్లాది మంది ప్రజాభిమానాన్ని అందుకుంటున్న వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అక్విడెక్టు పార్కులో కోఆర్డినేటర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజశేఖరరెడ్డి విగ్రహానికి వారు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆవిర్భావ దినోత్సవ కేకును కట్ చేసి, కార్యకర్తలకు పంచారు. మండల శాఖ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ తన పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, రాష్ట్ర నాయకులు మందపాటి కిరణ్‌కుమార్, అడ్డగళ్ల వెంకట సాయిరామ్, దొమ్మేటి వెంకటశివరామన్, యన్నాబత్తుల ఆనంద్, వాసంశెట్టి తాతాజీ, మద్దుల వరలక్ష్మి , మండల కార్యదర్శులు దొమ్మేటి దుర్గారావు, సాధనాల రమేష్, సర్పంచ్‌లు కొంబత్తుల ఏసుబాబు, వడలి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

మామిడికుదురు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నగరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ సెంటర్‌లో దివంగత నేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ నీతిపూడి గణేష్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పేదలకు గణేష్‌బాబు చీరలు పంచారు. పేదల సంక్షేమమే అజెండాగా పార్టీ ముందుకు వెళ్తుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాము, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షులు నెల్లి దుర్గాప్రసాద్, పార్టీ నేతలు తోరం భాస్కర్, జక్కంపూడి వాసు, కడలి శ్రీనివాస్, ఏటీ హుస్సేన్, తులా గోపాలకృష్ణ, జోగి రామకృష్ణ, పి.శ్రీనివాస్, పి.గోపాల్, తోలేటి ఆదినారాయ ణమూర్తి, వి.రామకృష్ణ, ఎ.వీరాంజనేయులు, టి. మోహన్‌రెడ్డి, బి.గంగారత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాల నుంచే పార్టీ పుట్టింది: మాజీ మంత్రి సూర్యారావు

మామిడికుదురు: ప్రజల కష్టాలు, కన్నీళ్ల నుంచే వైఎస్సార్ సీపీ పుట్టిందని మాజీ మంత్రి, రాజోలు నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గొల్లపల్లి సూర్యారావు పేర్కొన్నారు. మామిడికుదురులో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. పార్టీ సీనియర్ నేత కటకంశెట్టి ఆదిత్యకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ పతాకాన్ని గొల్లపల్లి ఆవిష్కరించారు. దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల శాఖ అధ్యక్షుడు బొలిశెట్టి భగవాన్ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడారు. ఎన్నో సవాళ్లను, ప్రతి సవాళ్లను ఎదుర్కొన్న గుండె ధైర్యం ఉన్న నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్ సీపీకి తిరుగులేదని గొల్లపల్లి పేర్కొన్నారు. జగన్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని, పార్టీ శ్రేణులు గుండె ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మట్టా శైలజ, పార్టీ నేతలు కేఎస్ఎన్ రాజు, కంచర్ల శేఖర్, అడబాల బ్రహ్మాజీ, కట్టా శ్రీనివాస్, కుసుమ చంద్రశేఖర్, సూరిశెట్టి బాబి, గుబ్బల మనోహర్, పాటి శివకుమార్, తెన్నేటి కిశోర్, ఎస్తేరు రాణి, తోరం భాస్కర్, గుబ్బల రోజా రమణి, కంచి శ్రీరామ్, ఉచ్చుల మోహన్, ఉచ్చుల విష్ణు, కొల్లాబత్తుల మున్నా, ముస్తఫా హైదర్, అల్లు బుజ్జి, పెదపాటి నాగలక్ష్మి, నేతల నాని, గుర్ర జాషువా, తాడి సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని రాజోలు మార్కెట్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు అడబాల జానకీరామ్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ రేవు జ్యోతి కేక్ కట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు దార్ల పెదబాబు, ఉచ్చుల దాసు, బొద్దపల్లి ప్రసాద్, గోగి రవీంద్ర, బుంగ శ్రీనివాస్, మోకా సురేష్, నార్ని మహాలక్ష్మి, పొన్నమండ రాజేష్, మట్టా నరసింహస్వామి, గొల్ల చిన్ని, మొల్లేటి నాగరాజు, ఉద్దరాజు రాజన్న, గొల్లపల్లి ప్రసాద్, పట్నాల రమేష్, కుక్కల మురళీ కృష్ణ, షేక్ బాషా, ఆకుల సత్తిబాబు, అడబాల సిరి, కడలి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లి: వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతోందని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్ అన్నారు. ముక్తేశ్వరం ఆయన ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు. కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండగా రాష్ట్ర పురోగతి వైపు ప్రయాణించిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మట్టపర్తి వెంకటరమణ, మేడిశెట్టి శ్రీను, గన్నవరపు సాయిప్రసాద్, గుత్తుల నాగబాబు, మిండగుదిటి రాంబాబు, కుసుమ సునీల్‌కుమార్, కాశి వీరవెంకట సత్యనారాయణ, చేట్ల రామారావు, యడ్ల పండు తదితరులు ఉన్నారు.

అంబాజీపేట: వైఎస్సార్ సీపీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి, పార్టీ ఆవిర్భావం నుంచి ఒకే ఒక్కడిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంచెలంచెలుగా ఎదిగి ప్రజా నాయకుడిగా దేశంలో గుర్తింపు పొందారని జెడ్పీటీసీ, పి.గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. అంబాజీపేట బస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ ఆవిర్భవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళ్లర్పించారు. అనంతరం కేకును కట్ చేసి అభిమానులకు పంచారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, రాష్ట్ర నాయకులు నేలపూడి స్టాలిన్‌బాబు, మందపాటి కిరణ్‌కుమార్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, కొర్లపాటి కోటబాబు, ముత్తాబత్తుల ప్రశాంత్, వాసంశెట్టి పెదబాబు, కుసుమ శ్రీను పాల్గొన్నారు.

దాతల సాయంతో భోజనశాల నిర్మాణం



భోజనశాలను ప్రారంభిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి

అయినవిల్లి: విద్యాభివృద్ధికి దాతల ముందుకు రావడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈవో) ఎస్కె సలీంబాషా అన్నారు. ముక్తేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయంతో నిర్మించిన భోజనశాలను బుధవారం డీఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వరరావు అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ఇటువంటి దాతల సమన్వయంతో పాఠశాలలోని పిల్లలందరి కోసం చక్కని భోజనశాలను ఏర్పాటు చేయడంతో ప్రధానదాత అంబటి మురళీ మోహన్ రావు కృషిని కొనియాడారు. ఆయనను ఈడీవో చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కొత్తపేట, అమలాపురం డివిజనల్ ఉప విద్యాశాఖాధికారులు, అయినవిల్లి మండల విద్యాశాఖాధికారులు కె.వెంకటేశ్వరావు, పెచ్చెట్టి శ్రీనివాస్, అల్లవరం మండల విద్యాశాఖాధికారి కె.కిరణ్ బాబు, ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పి.దొరబాబు, కోశాధికారి ఎన్.సత్యనారాయణ, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి తాచుపాము హల్‌చల్

అంబాజీపేట: గంగలకుర్రు అగ్రహారం ఓ ఇంటిలో అర్ధరాత్రి తాచుపాము హల్‌చల్ చేయడంతో స్థానికులు భయాందోలనకు గురయ్యారు. గ్రంధి సత్యనారాయణ ఇంటిలోకి తాచుపాము ప్రవేశించింది. దాంతో ఆయన కుటుంబ సభ్యులు భయాందోళనకు గురై భీమనపల్లికి చెందిన స్నేక్ క్యాచర్ గణేష్ వర్మకు సమాచారం అందించారు. దాంతో వర్మ తాచుపాముని చాకచక్యంగా పట్టుకుని డబ్బాలో బంధించారు. జన సంచారం లేని ప్రాంతంలో తాచుపామును వదిలిపెట్టాడు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

ఆలమూరు: 216ఏ జాతీయ రహదారి పరిధిలోని మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కొత్తపేట డివిజనల్ సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) ఎస్.మురళీమోహన్ అన్నారు. మండలంలోని జొన్నాడ నుంచి మడికి వరకు తొమ్మిది కిలోమీటర్ల మేర క్షేత్రస్థాయిలో ప్రమాద స్థలాలు (బ్లాక్ స్పాట్స్)ను రావులపాలెం సీఐ సీహెచ్ విద్యాసాగర్‌తో కలసి బుధవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధి జాతీయ రహదారిపై ఏడు డివైడర్లు ఉన్నాయన్నారు. ఈ ప్రదేశాల్లో పూర్తి స్థాయిలో ప్రమాదాలు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై స్థానికుల నుంచి అభిప్రాయాలను స్వీకరిస్తున్నామన్నారు. అలాగే చెముడులంక హైస్కూల్, చెముడులంకలో డివైడర్ లేకపోవడం వల్ల గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించామన్నారు. మడికి బస్టాండు సెంటర్ నుంచి కూరగాయల మార్కెట్ వరకూ సర్వీస్ రోడ్డును నిర్మించాల్సిన ఆవశ్యతను తెలుసుకున్నామన్నారు. అలాగే జొన్నాడ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మాణంలో జాప్యం పైన ఆయన ఆరా తీశారు. ఎస్సైలు ఎం.అశోక్, ఎస్.రాము, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

రావులపాలెం: వివిధ విద్యుత్ సబ్ స్టేషన్ల మరమ్మతులు, ట్రీ కటింగ్ నిమిత్తం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ అమలాపురం ఈఈ (ఆపరేషన్) కె.రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈతకోట 33 కేవీ ఫీడర్‌లో ట్రీ ట్రిమ్మింగ్, లైను మరమ్మతుల నిమిత్తం ఈ నెల 14 (శుక్రవారం) విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈఈ రాంబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈతకోట సెక్షన్ పరిధిలోని 33/11 కేవీ వెదిరేశ్వరం, ఈతకోట, ముమ్మిడివరప్పాడు సబ్‌స్టేషన్‌లో పరిధిలో అన్ని గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, అలాగే రావులపాలెం లైన్ ట్రీ కటింగ్ నిమిత్తం రావులపాలెం, ఊబలంక, రావులపాడు, కొమరాజులంక గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

అవసరమైతే ఇంజిన్ల ద్వారా సాగునీరు



పి.గన్నవరం కొత్త అక్విడెక్టును పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఎస్ఈ గోపీనాథ్

పి.గన్నవరం: రబీ పంటకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా సాగునీరు అందకపోతే ఇంజిన్ల ద్వారా నీటిని తోడుకునేందుకు గాను రైతులకు డీజిల్ అందిస్తామని ఇరిగేషన్ ఎస్ఈ కె.గోపీనాథ్ వెల్లడించారు. బుధవారం ఆయన స్థానిక పి.గన్నవరం ప్రధాన పంట కాలువను పరిశీలించారు. కొత్త అక్విడెక్టు కాలువలో గేట్ల వద్ద ఉన్న చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అక్విడెక్టుపై విద్యుదీకరణ, రోడ్డు, రెయిలింగ్స్ ఏర్పాటుకు రూ.కోటి అంచనాతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామన్నారు. వంతుల వారీ విధానంతో ఇబ్బందులు లేకుండా సాగునీరు అందిస్తున్నట్టు వివరించారు. లస్కర్ల జీతాలను ఎస్‌డీఎంఎఫ్ నిధుల నుంచి చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్ఈ తెలిపారు.

యువత పక్షాన వైఎస్సార్ సీపీ పోరాటం

- విప్పర్తి, గన్నవరపు, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి
- వివిధ ప్రాంతాల నుంచి అమలాపురం తరలివెళ్లిన పార్టీ శ్రేణులు



అమలాపురంలో యువత పోరు ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



పి.గన్నవరం నుంచి యువత పోరు కార్యక్రమానికి తరలివెళ్తున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి, కో ఆర్డినేటర్ గన్నవరపు



ముక్తేశ్వరం సెంటర్‌లో యువత పోరు నిరసన ర్యాలీలో పాల్గొన్న నాయకులు

పి.గన్నవరం: విద్యార్థులు, నిరుద్యోగ యువత పక్షాన వైఎస్సార్ సీపీ నిలబడి కూటమి ప్రభుత్వ అరాచకాలపై పోరాటం సాగిస్తుందని జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, పి.గన్నవరం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. అమలాపురంలో బుధవారం జరిగిన యువత పోరు ఆందోళన కార్యక్రమానికి పి.గన్నవరం నుంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అక్విడెక్టు నుంచి ఏటిగట్టు రోడ్ల సెంటర్ వరకూ పాదయాత్రగా వెళ్లి అక్కడి నుంచి అమలాపురానికి మోటారు సైకిళ్లు, కార్లపై ర్యాలీగా వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, నాయకులు మందపాటి కిరణ్‌కుమార్, నక్కా వెంకటేశ్వరరావు, కొక్కిరి రవికుమార్, దేశిరాజు సీతారామయ్య, నాగాబత్తుల యువరాజు, సరెళ్ల అప్పారావు, పుచ్చకాయల నర్సింహమూర్తి, దూనబోయిన రవిచంద్ర, జల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యువతకు కూటమి సర్కార్ దగా: మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ధ్వజం

కొత్తపేట: కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలిస్తాం. ఉద్యోగం వచ్చే వరకూ ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం తమ్ముళ్లూ..' అంటూ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ. ప్రతి సభ, సమావేశంలో ఇదే విషయాన్ని ఊదరగొట్టారు. ఇలా నిరుద్యోగులను, యువతను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు ఆ ఊసే ఎత్తడం లేదు. గద్దెనెక్కి తొమ్మిది నెలలైనా ఆ హామీలకు అతీగతీ లేదు. ఉద్యోగాల కల్పన కలగానే మిగిలింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎప్పుడిస్తారనే స్పష్టత కరువైంది. అంటూ కొత్తపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కూటమి సర్కార్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆ మేరకు జిల్లా కేంద్రంలో నిరసన, కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ కార్యక్రమానికి నియోజకవర్గంలో కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో యువత, పార్టీ శ్రేణులతో కలసి మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి భారీ ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో అముడా మాజీ చైర్మన్, జిల్లా పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీలు మార్గన గంగాధరరావు, తోరాటి లక్ష్మణరావు, కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీలు గూడపాటి రమాదేవి, కుడుపూడి శ్రీనివాసరావు, బోనం సాయిబాబు, జెడ్పీటీసీ మాజీ సభ్యులు సాకా ప్రసన్నకుమార్, బొక్కా వెంకటలక్ష్మి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ చిలువూరి రామకృష్ణంరాజు, రాష్ట్ర పార్టీ నాయకుడు కర్రి నాగిరెడ్డి, పీఏసీఎస్ మాజీ పర్సన్ ఇన్‌చార్జ్ ముసునూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ విభాగం మాజీ అధ్యక్షుడు కె.శ్రీధర్, ఆలమూరు మండల పార్టీ అధ్యక్షుడు తమ్మన శ్రీను, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షుడు కుర్రా శ్రీను, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి పాలంగి ఉమాదేవి, మండల యువజన విభాగం అధ్యక్షుడు గొల్లపల్లి స్వరూప్, నియోజకవర్గ వ్యాప్తంగా యువకులు, విద్యార్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అయినవిల్లి: అమలాపురంలోని కలెక్టరేట్‌లో జరిగిన యువత పోరు నిరసనలో అయినవిల్లి మండలం నుంచి భారీ ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థి సంఘాల నాయకులు భారీ ఎత్తున తరలివెళ్లారు. తొలుత ముక్తేశ్వరం సెంటర్ నాలుగు రోడ్ల కూడలికి భారీ ఎత్తున చేరిన పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నిరసన తెలిపారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బస్సులోను, మోటార్ సైకిల్‌పై నిరసన కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ ర్యాలీని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, పార్టీ సీనియర్ నాయకుడు మట్టపర్తి వెంకటరమణ పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కడలి భూపతిరావు, గుత్తుల నాగబాబు, పులిదిండి ప్రభాకరరావు, మేడిశెట్టి శ్రీను, ఆకుమర్తి దుర్గారావు తదితరులు ఉన్నారు.